జిల్లా డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన సిపి



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 20



## రాష్ట్రాన్ని సాధించిన సాధకుడు కేసీఆర్



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు

ఆలయాలలో ప్రత్యేక పూజలు, వృక్షార్చన కార్యక్రమాలు , కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్, తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేసిన వీరుడు, రాష్ట్రాన్ని సాధించిన సాధకుడు అని పేర్కొంటు బీఆర్ ఎస్ నేతలు సోమవారం ఉమ్మడి జిల్లా

మిగతా 2లో..







4 లో

అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే

## కఠిన చర్యలు

అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

7 లో



## నేడు మండలానికి మాల్దీవుల బృందం

7 లో

## ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎంపీ పోరిక బలరాం నాయక్



## స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- ఆలయాల ప్రతిష్టాపనతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- చెల్పూర్ లో కన్నుల పండుగగా ప్రతిష్టాపన మహోత్సవం
- వేద పండితుల మంత్రోచ్ఛారణతో మార్మోగిన గ్రామం
- భారీగా తరలివచ్చిన భక్తులు

2 లో



# రాష్ట్రాన్ని సాధించిన సాధకుడు కేసీఆర్



మొదటి పేజీ తరువాయి..

వ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, నాయకులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మొక్కలు పంపిణి చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే లు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిలు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.





ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 60 ఏండ్ల కలను సాకారం చేసిన పోరాట వీరుడని, తెలంగాణ ఆశ, ఆశయంగా జీవిస్తున్న తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ కేసీఆర్ అన్నారు. తెలంగాణ కు కేసీఆర్ ది పేగు బంధమని, సాధించిన తెలంగాణ ను 10 ఏండ్ల లో దేశంలోనే అ గ్రభాగన నిలిపిన పాలకుడని అన్నారు.







## జైళ్ల డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: అధికార కార్యక్రమాల కోసం సోమవారం హను మ కొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర జైళ్ల డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్



ఝూ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. డిజిపి ని కలిసిన వారిలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమ, ఏఎస్పి మనన్ భట్ ఎసిపిలు పాల్గొన్నారు.



## స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

గణపురం రూరల్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గత నాలుగు రోజులుగా చెల్పూర్ గ్రామంలో కనుల పండువగా శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కొనసాగుతుంది. సోమవారం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజర య్యారు ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే గండ్రకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ప్రజలందరూ సమిష్టిగా ఆలయాన్ని నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఆలయాల నిర్మాణం ప్రతిష్టాపన కార్యక్రమంతో గ్రామంలో ప్రశాంత వాతావరణ ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ప్రతిష్టాపన



మహోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రొచ్చారణతో గ్రామం మారుమోగిపోగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





## కేసీఆర్ ఫోటోకు పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్

## కేసీఆర్ కటౌట్ తొలగింపు పై మాజీ ఎమ్మెల్యే ఘాటు వాక్యాలు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పోచమ్మమైదాన్ సెంటర్ లో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల తో కలిసి కేసీఆర్ ఫోటోకు పాలాభిషేకం చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోచమ్మమైదాన్ జంక్షన్ ఒక్క సారిగా పింక్ వాతావరణం సంతరించుకుంది.అనంతరం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వృక్షర్చనా లో భాగంగా సికేఎం కళాశాల మైదానంలో మొక్కను నాటారు. కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### ఘాటు వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పలు చోట్ల కేసిఆర్ జన్మదిన కార్యక్రమంలో పాల్గోన డానికి వెళ్లిన మాజి ఎమ్మెల్యే నరేందర్ తిరిగి వచ్చే సరికి కేసిఆర్ కటౌట్ తోలగింపు తో ఘాటు వాక్యాలు చేశారు.ప్రభుత్వ అనుమతి తో కేసిఆర్ కటౌట్ ఏర్పాటు చేశామన్నారు.రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వానిది,మేమంతా కేసిఆర్ సైనికులం బెదిరింపులకు భయపడేది



లేదన్నారు.ఖబడ్దార్ ఇవి పాత రోజులు కావని తప్పకుండా పింక్ బుక్ లో లెక్కలు తీసి సమాధానం చెప్పుతామని ఘాటుగా వ్యాఖ్యాలు చేశారు.ఈ కార్యక్రమం లో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి,మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కలు నాటి

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



నర్సంపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ జాతి పిత తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన మహారక్తదాన శిబిరం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన సందర్భంగా నర్సంపేట పట్టణంలో మెగా రక్త దాన శిబిరం లో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు యువత అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉంది అని .ప్రత్యేకంగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త 3 మొక్కలు నాటి స్పూర్తి గా నిలుస్తున్నారు అని అన్నారు.కేసీఆర్ ఆనవాళ్లు లేకుంట చేస్తామనే చెప్పే అసమర్థ పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్ళు కళ్ళు తెరవాల్సి ఉంది.కేసీఆర్ గారు ఇచ్చే అటువంటి స్పూర్తి ముందు రాజనీతి ముందు ఎవరు కూడా పనికి రారు అని చరిత్ర తెలియజేస్తుంది అన్నారు.ప్రతీ పల్లెకు ప్రతి తండాకు వెళ్ళిన కేసీఆర్ పాటలు కెసిఆర్ చేసిన గుర్తులే కంటికి కనపడుతున్నాయి అందరూ కూడా వొాటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు కళ్ళు తెరవాలి కేసీఆర్ అవమాన పరిస్తే ప్రజలు తిరగబడుతారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం పూర్తిగా సన్నగిల్లింది, మళ్ళీ ఖచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వం వస్తది బి ఆర్ ఎస్ పాలనే వస్తది. రాజకీయాలకతీతంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, శానబోయిన రాజ్ కుమార్, గోనే యువరాజ్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వ్యక్తి వికాసానికి ట్రైన్ ది ట్రైనర్ ఎంతో అవసరం

## ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు

నర్సంపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):ఒత్తిడిని జయించడానికి వ్యక్తి వికాస నైపుణ్యం పెంపొందించడానికి విద్యార్థులకు బోధించడానికి ట్రైన్ ది ట్రైనర్ ప్రోగ్రాం ద్వారా 40 మంది టీచర్స్ కి శిక్షణ తరగతులను నర్సంపేట లోని గ్రీన్ రిసార్ట్ లో ట్రైనర్ గౌరోజు సదానందం ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా ఫౌండర్ గంప నాగేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 35 రోజులుగా 30 టాపిక్స్ మీద ఆన్లైన్ తరగతులు నిర్వహించి అందులో 40 మందికి 15 ఫిబ్రవరి 2025, 16 ఫీబ్రవరి 2025 తేదీలలో ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చామని తెలియజేశారు. మొదటిరోజు ప్రారంభోత్సవానికి గీతాంజలి డీజీ






స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, చివరి రోజు స్థానిక ఎస్సై గూడ అరుణ్ కుమార్, లెక్కల విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పిల్లలు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మా డిపార్ట్మెంట్లో కూడా ఆత్మహత్యలు ఎక్కువ జరుగుతున్నాయని ఇలాంటి టీచర్స్ వల్ల ఆ ఒత్తిడి తగ్గించే తరగతులు నిర్వహించడంతో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ లెక్కల విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా టీచర్స్ కు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పౌండేషన్ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

# ఇంటర్నల్ మార్కుల పరిశీలన షురూ

నెక్కొండ ఫిబ్రవరి 17:మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించబడిన ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం సోమవారం నెక్కొండ మండలంలో మొదలైంది. మండలంలోని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.రంగారావు





ఆధ్వర్యంలో సునీల్ కుమార్ లక్ష్మణులతో కూడిన పరిశీలక బృందం విద్యార్థుల రికార్డులు,రిజిస్టర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్ లో కూడా సాధించిన మార్కులు పరిశీలించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, పరీక్షల విభాగం ఇంచార్జ్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలన కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గీత యాకయ్య భూలక్ష్మి వెంకట్రాజం దయాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఆలయాలలో అన్ని ఏర్పాట్లను

# సమన్వయంతో పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ, ఫిబ్రవరి 17 ,మేజర్ న్యూస్ సూర్య: మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం తో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఆలయాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.





# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి అధికారులు సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ





గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.నేటి ప్రజావాణి లో మొత్తం 86 దరకాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖ కు సంభంధించినవి 33, వ్యయసాయశాఖ 7, డిఆర్డీఓ, జిడబ్ల్యూ ఎంసీ, ఎంజిఎం 5 చొప్పున, సంబంధిత శాఖల నుండి మిగిలిన వినతులు స్వీకరించడం జరిగిందన్నారు.సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



### ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

#### ఎంపీ పోరిక బలరాం నాయక్

మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య):బ్యాంకు అధికారులు, చైర్మన్ లు సమన్వయంతో పనిచేసి, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక. బలరాం నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోపిఏసిఎస్ చైర్మన్ చాపల. యాదగిరి రెడ్డి పదవీకాలం పొడిగించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,డాక్టర్ జాటోతు .రామ చంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక.బలరాం నాయక్ కు శాలువ తో సన్మానించి,పూల బొకేతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పదవులు ఉన్న లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసినప్పుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము. యుగంధర్ రెడ్డి,కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ రెడ్డి, బట్టు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్
### -కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ): విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలం ఇస్లాపురం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (వసతి గృహం)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడారు.పిల్లల





ఆరోగ్యం పై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు.ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్య బోధనలు అందించాలన్నారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాల న్నారు.వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### మార్చి 5 నుండి 25 పరీక్ష కేంద్రాల్లో వార్షిక పరీక్షలు

వరంగల్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు.జిల్లా వ్యాప్తంగా 26 పరీక్ష కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్ష కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్తు సరఫరా, బిఎస్ ఎన్ ఎల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు,విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘం నూతన డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య): నూతన సంవత్సరానికి సంబంధించిన సంక్షేమ సంఘం డైరీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అవిష్కరించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ,డిప్యూటీ సీఈవో ల సంక్షేమ సంఘ నూతన డైరీ ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఎఎస్ సోమవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డి.ఆర్.డి.ఓ కౌసల్యాదేవి,డిపిఓ కల్పన,డిప్యూటీ సీఈవో వసుమతి తదితరులు పాల్గొన్నారు.



## నిబద్ధతతో ప్రజల వినతులు పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
### గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య): నిబద్ధత తో ప్రజల వినతుల పై స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ హాజరై వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 22,హెల్త్ సానిటేషన్07,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)04,టౌన్ ప్లానింగ్ 31,మంచినీటి సరఫరా 10, హార్టికల్చర్ 02 ల నుండి మొత్తం 76 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా,ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ లు రమేష్,లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి,రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)మనుగొండ గ్రామానికి చెందిన ఎంబాడీ సరోజన ఇటీవల గుండెపోటుతో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి పంపిన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో,ఎంబాడి పరమేష్, ఎంబడి మహేందర్, కందికొండ రాజకుమార్,మర్రి చిన్న ఎల్లయ్య,గాడుదుల బొంద్యాలు, కాయితా అశోక్, తుప్పరి రవికృష్ణ, ఏం బాడీ మల్లేష్, ఎంబాడి రాజారామ్, గుర్రం మల్లేష్, గుండా ఐలయ్య, దోమ శివ, గాడుదుల బుచ్చయ్య, శ్రీను,స్వామి, రాజు, కుమారస్వామి,సతీష్, రజనీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందచేత



టేకుమట్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు దూడపాక శ్రీనివాస్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి పేట ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాఘవరెడ్డి పేట ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు విద్యా కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు గడప శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడాలంటే విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, చాలా అవసరమని, విద్యార్థిలో క్రమశిక్షణతో చదివి, ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించడం కోసం నిరంతరం కష్టపడి చదివి తల్లిదండ్రులు కంటున్న కలలను సాకారం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు దూడపాక శ్రీనివాస్ మాదిగను ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘు రెడ్డి పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి పద్మ, ఉపాధ్యాయులు బిట్ల వేణు, కే సుధాకర్, పి ముండయ్య, జి రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ రమేష్, బి హరికృష్ణ, అంగన్వాడీ టీచర్స్ వనమాల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి



హనుమకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సమ్మిళిత విద్య సమన్వయకర్త సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ లోని ఏకశిలా కాన్సెప్ట్ హైస్కూల్ లో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి పాఠశాల విద్యార్థులతో కూడిన ప్రహరి క్లబ్ ను ఏర్పాటు చేశారు. ప్రహరీ క్లబ్ లో పాఠశాలకు చెందిన 6 నుండి పదో తరగతి వరకు విద్యార్థులతో కూడిన విద్యార్థుల బృందంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ కూడా మత్తు పదార్థాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. మత్తు పదార్థాలతో అనేక దుష్ఫలితాలు కలుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు విక్రయించిన, సేవించిన ఆ సమాచారాన్ని ప్రహరీ క్లబ్ విద్యార్థులకు, సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారం అందించినట్లయితే సంబంధిత గ్రామ పోలీస్ అధికారికి తెలియజేస్తారన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలను బాల్య దశ నుంచే అలవర్చుకుంటే జీవితం ఆనందమయంగా ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేసా మని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవికుమార్ విద్యార్థులలో ప్రేరణ కల్పించే విధంగా ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టుబడిన 18 ట్రాక్టర్ల ఇసుక వేలం

### ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని ఇసుకను దక్కించుకోగలరు : తహశీల్దార్ శ్వేతా రావు



రేగొండ, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలంలో పట్టుబడిన 18 ట్రాక్టర్ల సీజ్ చేసిన ఇసుకను బుధవారం తహశిల్దార్ శ్వేత రావు ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని వివరాల ప్రకారం.. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 18 ట్రాక్టర్ల ఇసుకను అనుమతి లేకుండా నిల్వ ఉంచగా రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను ఈ నెల 19వ తేదీ ఉదయం 10:30 గంటలకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని ఇసుకను దక్కించుకోవాలన్నారు.ఇందుకు గాను ప్రవేశ రుసుము దరవత్తు రూ.1000 చెల్లించి వేలం పాటలో పాల్గొనలన్నారు. వేలం పాట కనీస ధర రూ.1500 గా నిర్ణయించారు. కనీస ధర కంటే ఎక్కువ పాట పాడిన వారు మొత్తం చెల్లించి ఇసుకను తీసుకపోగలరన్నారు. మిగతావారికి దరావత్తును వెంటనే వాపసు ఇవ్వబడునని తెలియజేశారు.



## టేకుమట్లలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

టేకుమట్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అందరూ కలిసి కెసిఆర్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం, నీళ్లు,నిధులు, నియామకాలు లాంటి అనేక పథకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుందని భావించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసిన వీరుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, మాజీ ఎంపీటీసీలు ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఉ ద్ధ మారి మహేష్ యాదవ్, బిల్ల కంటి ఉమేందర్రావు, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, కందుల విజయ దేవేందర్, బిఆర్ఎస్ మండల నాయకులు బందెల నరేష్, మారేపల్లి కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్డ కోటి, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఎల వేణి భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



## అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్: ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం మహాదేవ్ పూర్ మండ లం బొమ్మాపూర్ ఇసుక క్వారీతో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్ట్ ను ఎస్పి ఆకస్మిక తనిఖీ చేశారుఈ సందర్భంగా క్వారీలో ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డులను పరిశీలించినారు. క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ టిడిపిపి చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం



క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగాచర్యలు తీసుకుంటామని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

# నేడు మండలానికి మాల్దీవుల బృందం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నేటి నుంచి మూడు రోజులపాటు మాల్దీవుల అధికారిక బృందం పర్యటించనుంది. 29 మందితో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొననున్నారు. పర్యటనకు సంబంధించిన వివరాలను ఎంపీడీవో వీరేశం సోమవారం వెల్లడించారు. 18 న ఎంపీడీవో కార్యాల యాన్ని సందర్శించి, మండల స్థాయి అధికారులతో పరిచయ కార్యక్రమా న్ని నిర్వహిస్తారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ ని సందరి శ్స్తారు. 19 న ములుకనూరు మహిళా డెయిరీ, ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడ నిర్వహించే కార్యకలాపాలను గూర్చి తెలుసుకుంటారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల పనితీరును పరిశీలిస్తారు. 20 న వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి, పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలను సందర్శించనున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్17 ఫిబ్రవరి :మేజర్ న్యూస్ (సూర్య) : మద్యం సేవించి వాహనాన్ని నడిపిన వంకుడోతూ వెంకన్న , గోగులోతు హరీష్ నాయక్ ,పోచంపల్లి శ్రీకాంత్, అలకుంట ఎల్లయ్య లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో శని ,ఆదివారాల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు సోమవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు

# గీసుగొండలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ మండలంలోని పలు చోట్ల మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.కొనయమాకుల గ్రామం వద్ద మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదినకే కట్ చేసి పండ్లు పంపిణి చేశారు.అనంతరం గీసుగొండ మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని అన్నారు.తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.

భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా,ఆయురోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,బోడకుంట్ల ప్రకాష్, జైపాల్ రెడ్డి,గుర్రం రఘు,పసుల రాజేందర్,మంద రాజేందర్,సిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్,లెనిన్ గౌడ్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా కమిటీ పిలుపు మేరకు గీసుగొండ పంచాయితీ కార్యదర్శులు గ్రామపంచాయితీలో పేరుకుపోయిన చెక్కుల చెల్లింపుతో పాటు పంచాయతీల నిర్వహణ కొరకు నిధుల విడుదల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో కృష్ణవేణికి,ఎంపీఓ ఆడేపు ప్రభాకర్ కు వినతిపత్రం అందచేశారు.కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు ఆర్ శంకర్ రావు,జిల్లా నాయకులు పి.శ్రీధర్,పంచాయితి కార్యదర్శులు లావణ్య, ప్రవీణ,సునిత,హేమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతంలో కలెక్టర్ పర్యటన

## పలిమల ముకునూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్

## పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల పరిశీలన

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:జిల్లా సరిహద్దు అటవీ గోదావరి పరివాహక ప్రాంతమైన పలిమల మండలం ముకునూరు శివారు గ్రామమైన తిమ్మేటి గూడెంలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆశ్రమ పాఠశాల, ఎంపీపీఎస్, అంగన్ వాడి కేంద్రం, గ్రంధాలయాలను పరిశీలించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల విధులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్, పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. పాఠాలు చదివించి బాగా చదవాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని పరిశీలించి గ్రంథాలయానికి అవసరమైన ర్యాక్స్, కుర్చీలు, పోటీ పరిక్షాలకు అవసరమైన పుస్తకాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు చెప్పే పద్యాలను విని అభినందించారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా, సంక్షేమ అధికారి ద్వారా ప్రతిపాదనలు పంపాలని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం చేశారా, మెనూ ఏమి పెట్టారు, బావుందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. డిజిటల్ క్లాస్ ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను అదేశించారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థుల వివరాలు ఆపార్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలకు ఎక్కువ మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, విద్యార్థులు క్రమం తప్పక పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు పాఠశాలలు కు వచ్చేలా చూడాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు, కిటికిలకు తలుపులు, గ్రీన్ బోర్డ్స్, మరమ్మతులు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి ముందుగా నీలంపల్లి వద్ద బ్రిటిషర్లు నిర్మించిన ఇచ్చంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎపిఓ ప్రకాష్ రెడ్డి, సీడీపీఓ రాధిక, ఏపీఎం సునీత పంచాయతి కార్యదర్శి వినయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.









## అంగన్ వాడి కేంద్రాల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీరాజ్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏరియాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పెయింటింగ్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి కావాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయినట్లయితే వెంటనే బిల్లులు సమర్పించి వాటికి పేమెంట్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై. వి. గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జఫర్ గడ్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, ఇల్లందుల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అదేవిధంగా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషిచేసి తెలంగాణను భారతదేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపాడని వారు పేర్కొన్నారు. ఔ ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి నజీర్. మాజీ రైబస మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, భాష బోయిన అనిల్, అన్న బోయిన సంపత్, అన్నబోయిన శ్యామ్, మాడ రాజ సంతోష్, భాష బోయిన నరేష్, భువనగిరి నాగరాజ్, నలబోయిన రమేష్, పిట్ట నరసయ్య, బైరి సత్యనారాయణ, కుంటాల యాకనాథం, సముద్రాల స్వామి, సముద్రాల నరసయ్య, నల్ల తీగల రాజు, నల్ల తీగల నర్సింగం, తదితరులు సోషల్ మీడియా ఇన్చార్జి కాట కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు



మల్హార్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ స్వాతంత్ర యోధుడు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హనుమాన్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచెర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన-మొగిలి, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు బూడిద మల్లేష్, దేవర్నేని రాజేశ్వర్ రావు,మల్క రాజేశ్వర్ రావు,గుమ్మడి రవి, కామ బాపు, శ్రీరాముల ప్రశాంత్,చల్ల కుమార్, మల్క కిషన్, రాజయ్య, గడ్డం రమేష్, ఇందారపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీలో నిప్పును ఆర్పిన అధికారులు



మల్హార్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని మల్లారం, కొయ్యూరు సెక్షన్ పరిధిలోని రిజర్వు ఫారెస్టులో సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా మంటలు చేరేగాయి స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు కొయ్యురు సెక్షన్ అధికారి లక్ష్మన్, ఎఫ్ బి ఓ వెంకటేష్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడంతో పెను ప్రమా దం తప్పింది. రిజర్వ్ ఫారెస్ట్ లో వేసవిదృష్ట పశువుల కాపరులు, వాహనదారులు బీడీ సిగరెట్లు కాల్చి వేయడంతో ఎండు గడ్డి అంటుకొని పాక్షికంగా కాలిపోయినట్లు అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. మల్లారం-కొయ్యూరు రహదారి వెంట ప్రయాణించే వాహనదారులతో పాటు పశువుల కాపరులు సిగరెట్, బీడీలను నిర్లక్ష్యంగా పారవేయరాదని అడవులతోనే మానవ మనుగడ సాధ్యం అని ఇది అందరి బాధ్యత అని తెలిపారు.

## రైతులకు సాగునీరు అందించడంలో

# ప్రభుత్వం విఫలం

### చలివాగు చెక్ డ్యామ్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



టేకుమట్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట రైతులకు సాగును అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తక్షణమే రైతులకు సాగునీరు అందించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి ) గుమ్మడవల్లి గ్రామాల వద్ద చలివాగుపై నిర్మించిన చెక్ డ్యామును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు రెండు పంటలకు సరిపడే నీరు అందించే వారిని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ ప్రభుత్వ హాయంలో రైతులకు రుణమాఫీ, రైతు బీమా, సబ్సిడీపై ఎరువులు విత్తనాలు కొరత లేకుండా అందించి, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేసే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తూ చలివాగు, మానేరు వాగు పరివాహ ప్రాంతాల రైతుల పంటలకు సరిపడా నీరు విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన



కార్యదర్శి ఆకునూరు తిరుపతి మాజీ సర్పంచులు బిల్లా కంటి ఉమేందర్రావు, ఉద్దమారి మహేష్ యాదవ్ , నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నం కోమల చంద్రయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, ఆది సునీత రఘు, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్డ కోటి, బి ఆర్ ఎస్ మండల నాయకులు బందెల నరేష్, గువ్వాడి లక్ష్మణ్, బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, టేకుమట్ల ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ సీనియర్ నాయకులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి17,మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పెరుమాండ్ల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా సోమవారం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను గతంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పని చేయడం జరిగిందని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఉంటూ గత 9 ఏళ్లుగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గా పని చేస్తున్నానని పేర్కొన్నారు.2008 లో జరిగిన ఉప ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి తాను ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు.తిరిగి 2009 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని తెలిపారు. అదేవిధంగా 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో జరిగిన అన్ని ఉప ఎన్నికల్లో పార్టీ



ఆదేశానుసారం తన సొంత ఖర్చులతో కొంతమందిని తీసుకెళ్లి బూతుల,గ్రామాల అలాగే పట్టణాల ఇంఛార్జీలుగా పని చేస్తూ బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు.పార్టీ ఆదేశానుసారంకేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్నటువంటి బండి సంజయ్ గతంలో రాష్ట్ర అధ్యక్షుని చేపట్టిన ప్రతి ప్రజా సంగ్రామ యాత్రలలో తన సొంత ఖర్చులతో కార్యకర్తలను తీసుకెళ్లి పాద యాత్రలో పాల్గొనడం జరుగిందన్నారు. తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నానని,గతంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2018 లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన తనను స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ గా కొనసాగిస్తూ ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.తనను స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా నియమించిన అధిష్టానానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్ని వర్గాలకు న్యాయం చేసిన నేత మాజీ సీఎం కేసీఆర్

### ములుగు స్ఫూర్తిగా కళ్యాణ లక్ష్మీ

### జడ్పీ మాజీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగాజ్యోతి

### కేసీఆర్ జన్మదినం సందర్భంగా వేడుకలు

ములుగు రూరల్, ఫిబ్రవరి 17 ( మేజర్ న్యూస్ సూర్య) : పదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన నేత మాజీ సీఎం కేసీఆర్ అని, ములుగు మండలం భాగ్యతండాలోని కుటుంబ పరిస్థితులను చూసి కళ్యాణలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చారని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం ములుగు మండలం భాగ్యతండాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. పేదలకు చీరెలు పంపిణీ చేశారు. అనంతరం ములుగులోని ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. ముందు చూపు ఉన్న మహానేత కేసీఆర్ అని, ఆంధ్ర పాలకుల నుంచి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ప్రజాశ్రయేష్సే ధ్యేయంగా పథకాలు రచించి అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీ, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి .. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఇప్పటికే కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని కొనియాడారు. అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక



గోవింద్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, నాయకులు పోరిక విజయ్ రాం నాయక్, గరిగ రఘు, ఆకుతోట చంద్రమౌళి, వేములపల్లి భిక్షపతి, దుర్గం రమణయ్, గొర్రె సమ్మయ్య, తాళ్ల సాంబయ్య, కోగిల మహేష్, గండి కుమార్, వెంకటేశ్వర్లు, సంతోష్, రమేష్, నాజర్, కుమార్, విజయ, స్వరూప, సిద్దు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం

### పట్ట భద్రుల ఆత్మీయ సమ్మేళనానికి హజరైన నాయకులు



మల్హర్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : మెదక్-నిజామాబాద్, కరీంనగర్ - ఆదిలాబాద్ కాంగ్రెస్ పట్ట భద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సోమవారం మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్ లో జరిగిన పట్ట భద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగెం రమేష్, చిన్న మల్లయ్య, ఎడ్ల నారయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్

### జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి17,మేజర్ న్యూస్(సూర్య): మాజీ సీఎం కేసిఆర్ జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ గాంధీ కేసీఆర్ అని అన్నారు.దేశంలో రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ అవసరం ఎంతో ఉందని రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీఅధికారంలోకి వస్తుందని కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,జిల్లా సీనియర్ నాయకుడు ఇనుగాల నర్సింహ రెడ్డి,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,జిల్లా నాయకులు గుర్రం ఏసుబాబు,గుర్రం శంకర్, కనకం గణేష్,కుంభం కుమార స్వామి,బంగ్లా శ్రీనివాస్, ఊరడి లింగం,గోనెల ఉప్పలయ్య,గోవింద్ అశోక్, చింత శ్రీనివాస్,గాదె రాజు, బత్తిని రాజేష్ ఖన్నా,జింక భిక్షపతి,పులి శ్రీనివాస్,హీరాసింగ్,యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# డబ్ల్యూడిసి నిధులపై ఏపిడి విచారణ?



## అధైర్య పడవద్దు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మల్హార్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య :భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఎండీ గౌస్ పాషా అనారోగ్యంతో భాదపడుతుండగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. ప్రస్థుత ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన బండారి మల్లయ్య, ఇందారపు సమ్మక్క కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మండల యూత్ అద్యక్షులు జాగరి హరిష్, మాజీ ఎంపిటిసి రావుల కల్పన- మొగిళి, వాలా యాదగిరిరావు, గ్రామ శాఖ అద్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు మల్క రాజేశ్వర్ రావు, నారమల్ల నవీన్, అర్ని సత్యనారాయణ, బొబ్బిలి రమేష్, తిక్క వినయ్, శేనం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల డ్రైవర్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా రవీందర్



గణపురం రూరల్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షునిగా పూదరి రవీందర్ గౌడ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా సురేష్, సెక్రటరీగా దేవేందర్, కోశాధికారిగా డి దేవేందర్ కార్యవర్గ సభ్యులు డి అజయ్, శివాజీ, సురేష్, సంపత్, పాషా,అనిల్, ప్రశాంత్, డి తిరుపతి, కుమార్, రాజేందర్ ఎన్నిక కాగ మండల అధ్యక్ష పదవికి సహకరించిన ప్రైవేట్ స్కూల్ బస్సు మండల అసోసియేషన్ సభ్యులకు రవీందర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గణపురం రూరల్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: కేటీఆర్ సేన ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బి అర్ ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్.కల్వకంట్ల తారకరామా రావు కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ ఆదేశాలతో మాజీ ముఖ్యమంత్రి కల్వకంట్ల చంద్ర శేఖర్ రావు ముందస్తుగా పేదప్రజలతో (రైతు కులీలతో) కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసినట్లు భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి కెటిఆర్ సేన భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు లు తెలిపారు.






## సిసి,సిఏలతో రహస్య సమావేశం

## షోకాజ్ ఇచ్చిన చర్యలు శూన్యం

మల్హార్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని శ్రీలక్ష్మి మండల సమాఖ్య సెర్ఫ్ డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ ఆలస్యంపై సోమవారం భూపాలపల్లి జిల్లా ఏపిడి గోవింద జాదవ్ విచారణ జరిపినట్లు సమాచారం. అయితే ఈ విచారణ సిసి,సిఏలతో కార్యాలయంలో రహస్య సమావేశం నిర్వహించడంపై ఆంతర్యమేమిటో కానరాలేదు.ఇందుకు సాక్షాత్తు నిదర్శనం సమావేశం ఫొటోస్ బయటకు పొక్కకుండా చూడటమే.ఏపీఎం కమల నిర్లక్ష్యంగా డబ్ల్యూడిసి మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ పేద మహిళ సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చే సదుద్దేశంతో 2022-23లో కేంద్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలైన డబ్ల్యూడిసి రూ.1.79 కోట్ల నిధులను ఏపిఎం మూడు నెలల్లో గ్రౌండింగ్ చేసి యూనిట్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి కానీ ఏపిఎం గత రెండేళ్లుగా అట్టి నిధులను గ్రౌండింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డీఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఉరుకుల పరుగులతో ఒకే రోజులో ఆయా గ్రామాల ఎస్సీ, ఎస్టీ నిరుపేద మహిళలకు రుణాలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. కాగా ఏపిడి గోవింద్ జాదవ్ కొయ్యూరు శ్రీలక్ష్మి మండల సమాఖ్య సెర్ఫ్ లో ఏపిఎం తో పాటు సెర్ఫ్ సిబ్బందితో రహస్య విచారణ జరిపడం పట్ల దాగి ఉన్న ఆంతర్యం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది

**నివేదికను కలెక్టర్ కు అందజేస్తాం...**

రూ.1.79 కోట్ల డబ్ల్యూడిసి నిధులను విఏఓ సమైక్య గ్రూపు మహిళలకు అందజేయడంలో ఆలస్యంపై సోమవారం కొయ్యూర్ ఐకెపి కార్యాలయంలో ఎపిఎం,సిసి,సీఏ లతో విచారణ చేపట్టాం. ఇప్పటి వరకు గ్రామ సమైక్య సంఘాలకు నిధులు గ్రౌండింగ్ చేసినట్లుగా తెలిపారని,ఈ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఎపిడి తెలిపారు. డబ్ల్యూడిసి నిధుల వడ్డీ సైతం మండల సమాఖ్యలోనే జమైనట్లుగా తెలిపారు.



## రాష్ట్ర స్థాయి ఖో ఖో టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు

**వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్**

గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గత నెలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు విజయవంతంగా నిర్వహించిటకు ప్రధాన భూమిక పోషించిన తెల ంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కన్వీనర్ వీరగోని రాజకుమార్, అల్లం మర్రెడ్డి దాతలను వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కోట రాంబాబు,జాయింట్ సెక్రటరీలు మానుపాటి రమణ,గోనెల సదానందం, గట్టికొప్పుల సురేష్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణ చరిత్రలో మరిచిపోలేని విదంగా నిర్వహించారని,ఇప్పటివరకు ఎవ్వరు చెయ్యని విదంగా సహాయ సహకారాలు అందించారాని జిల్లా కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్ తెలిపారు.టోర్నమెంటుకు భోజన సదుపాయాలతో పాటు గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు ఇండివిజల్ ప్రైజెస్ స్టేట్ అఫీషియల్స్ ,లోకల్ అఫీషియల్సుకు ట్రాక్ సెట్ లో అందించిన అల్లం బాల కిషోర్ రెడ్డికి,క్రీడాకారులకు ట్రాక్ సూట్ లు, ప్లేయింగ్ కిట్టు అందించిన పేగళ్లపాటి లక్ష్మి నారాయణ,ఏనుగుల మంజుల సాంబారెడ్డి,డాక్టర్ కళ్యాణ్ పసునూటీ,డాక్టర్ మేరుగు సుధాకర్ లకు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కోట రాంబాబు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గణిత టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన ఓయాసిస్ విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి17,మేజర్ న్యూస్(సూర్య):శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని ఎస్ వైఎస్ కాలేజీలో జనవరి 5 న నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఓయాసిస్ స్కూలుకు చెందిన కె.చరణ్ 8వ, పి.సాద్విన్ రెడ్డి 3వ,ఎం.నోమాన్ 3వ తరగతిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులను అలాగే జి.హాసిని 10వ,కె.శివ 8వ,పి.ఐశ్వర్య 7వ,పి.స్వేదన్ రెడ్డి 6వ,సీహెచ్ మహన్య 6వ తరగతులలో జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ విద్యార్థులు ఈ నెల 15 న శనివారం రోజున హన్మకొండలోనికాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి,హన్మకొండ రిజిస్టర్ రామచందర్ అలాగే ఏసీపీ పింగళి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అవార్డులను తీసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులను పొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డితో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కమలాకర్, రవీందర్, కీర్తిప్రసాద్,శ్రీలత,స్రవంతి,షకీరా,అర్చన తదితరులు అభినందించారు.

# 1427 మంది పాఠశాల విద్యార్థులకు ఐ స్క్రీనింగ్ పరీక్షలు

## - ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్

ములుగు రూరల్, ఫిబ్రవరి 17 ( మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖల ఆదేశాలతో ఆర్బీఎస్కే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ములుగులోని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్టూడెంట్స్ కు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో గుర్తించిన కంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ రోజు ప్రణాళికాబద్ధంగా 100మంది విద్యార్థులకు





స్క్రీనింగ్ నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. మొదటి రెండు దఫాలలో ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలు, బీసీ, ఎస్సీ, ట్రైబల్, మైనార్టీ వెల్ఫేర్, కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలల్లో కంటి సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించి 1427 మంది పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆర్బీఎస్కే వాహనాల ద్వారా స్కూలు విద్యార్థులను జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తీసుకువచ్చి రీ - స్క్రీనింగ్ చేస్తున్నామని వెల్లడించారు. ప్రధాన ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఆఫ్రిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డి విద్యార్థులకు ఐ రీ- స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, వైద్యులు శ్రీనివాస్, వెంకటేష్, నవీన్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, ఫాడీఈవో అనిల్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





## కెసిఆర్ జన్మదిన సందర్భంగా కోటగుళ్ల గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు



గణపురం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ అధినేత కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణప్పేశ్వరాలయం కోటగుళ్ళలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి కెసిఆర్ పేరున అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యంతో నిండు నూరేళ్లు ఉండాలని గణపేశ్వరుడిని వేడుకున్నారు, మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి రావాలని ఆయన వెంట జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, సాయిరాం తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆకాశవాణి 35 వ వార్షికోత్సవ వేడుకలు

హనుమకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో సోమవారం ఆకాశవాణి వరంగల్ కేంద్రం ఏర్పాటుచేసి 35 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను వరంగల్ ఆకాశవాణి క్యాజువల్ అనౌన్సర్స్ మరియు క్యాజువల్ కాంపెరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు డా.మోటె చిరంజీవి మరియు ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం మాట్లాడుతూ వరంగల్ ఆకాశవాణి కేంద్రం ఏర్పాటై 35 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని అన్నారు.రైతులు, విద్యార్థులు,





యువత, మహిళలు, చిన్నారులు, వైద్య, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధినిస్తుందన్నారు. ఎంతోమంది మేధావులను, ప్రముఖులను కూడా ఇంటర్వ్యూలు చేసి వారి చరిత్రను ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అలాంటి ఆకాశవాణి వరంగల్ కేంద్రం నిరంతరం శోభాయమానంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు డాక్టర్ పసుల ఎల్లయ్య,కోశాధికారి డాక్టర్ పరంకుశం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు భాగ్య,పింగిలి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ఇనుగుర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద సోమవారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కెసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,మాజీ ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,పింగిలి శ్రీనివాస్,మంగ్యా నాయక్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



తొర్రూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) స్థానిక పట్టణ కేంద్రంలోబిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూర్ మండల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాటి మీద దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక అర్చనలు చేయించి అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ వేల్పుకొండ రాంబాబు, తొర్రూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి తెలంగాణ జాతిపిత కెసిఆర్ పుట్టిన రోజు సంబరాలు పార్టీ నాయకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోనోగోటి సోమేశ్వర్ రావు, మాజీ జెడ్ పి టి మంగలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి నలమాస ప్రమోద్ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎస్కే అంకుస్, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్, కర్నే నాగరాజు, గుగులోతు శంకర్, రాయిసెట్టి వెంకన్న, లెగల వెంకట్ రెడ్డి, మయూరి వెంకన్న, పెర్ల జంప, తుర్పటి రవి, విరారెడ్డి, దామోదర్ రెడ్డి, లింగన్న, రమేష్, స్వామి, ఉప్పల్య, పూలమ్మ, రాములు, రాజమౌళి, కొండ వెంకన్న, టీకు నాయక్ బాలు నాయక్, ఆశయ్య , రాజు,నాయకులు మురళీ, యాకు, మల్లేష్, రంజిత్, రాంబాబు, శ్రీను సోమలింగం, సోమయ్య, భిక్షపతి, లింగన్న యాదవ్, సంపత్, కవర్ల శ్రీను, అరుణ్, యాకయ్య ,అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు , యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



### కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్
### కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు
### ప్రభుత్వ పాలన పట్ల విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ ను కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రం సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే,అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. అదేవిధంగా కేసీఆర్ జన్మదినం పురస్కరించు కొని మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓలం చంద్ర మోహన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సీనియర్ నాయకులు సట్ల వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,ఎన్నమల ప్రభాకర్, ఘనపారపు రమేష్, అన్నెపాక వెంకన్న,బిర్రు వెంకన్న,ధరావత్ భీమా నాయక్,తారా సింగ్,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అపార్‌లో ప్రతి విద్యార్థి పూర్తి వివరాలు నమోదు



### మండల విద్యాశాఖాధికారిని సునీత రాణి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య):అపార్ వెబ్ సైట్ లో ప్రతి విద్యార్థి పూర్తి వివరాలు నమోదు చేస్తున్నట్లు భీమదేవరపల్లి మండల విద్యాశాఖాధికారిని సునీత రాణి తెలిపారు. అపార్ లో విద్యార్థుల నమోదును వేగవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. భీమదేవరపల్లి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆటోమ్యాటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ఐడీలను త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అపార్ నమోదులో భీమదేవరపల్లి మండలం, జిల్లాలోనే రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. అపార్ నమోదు ప్రక్రియ ఇప్పటివరకు 75 శాతం పూర్తయిందని, మిగిలిన విద్యార్థుల వివరాలు డేట్ ఆఫ్ బర్త్ లలో తప్పిదాలు ఉండడం వల్ల చేయలేదన్నారు. డేట్ ఆఫ్ బర్త్ లను సరిచేయాలని తల్లిదండ్రులకు సూచించినట్లు తెలిపారు. అనంతరం వారి వివరాలను నమోదు చేస్తామన్నారు. మండలంలో 10 మంది విద్యార్థులకు ఆధార్ కార్డు లేదని, ఎమ్మార్వో ను సంప్రదించి వారికి ఆధార్ కార్డు జారీ గూర్చి చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని, పాఠశాలల రికార్డులను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓ తో పాటు సిఆర్పి మాదుగుల హిమాసాగర్ ఉన్నారు.

# కుల గణనకు సహకరించకపోవడం శోచనీయం



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనకు కొంతమంది వ్యక్తులు సహకరించక పోగా ప్రభుత్వంపై బురదజల్లే విధంగా మాట్లాడడం శోచనీయం అని కాంగ్రెస్ పార్టీ ఓ బీసీ సెల్ కేసముద్రం మండల అధ్యక్షులు చిట్ల సంపత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్, బీసీ నాయకులు ముదిగిరి సాంబయ్య, తరాల వీరేష్ యాదవ్, సామల నరసయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేసి రాజకీయ, విద్య,ఉద్యోగ వివిధ రంగాలలో 42 శాతం అవకాశాలు కల్పించడంతో పాటు చట్టసభలలో ఉండాలన్న చిత్తశుద్ధితో కుల గణనకు అంకురార్పణ చేసి చట్టసభలో ప్రవేశపెట్టారని, అయితే ఇప్పటికీ కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లే విధంగా వారు కుల గణనకు సహకరించక పోవడం శోచనీయం అని, ఇప్పటికైనా 3.01 శాతము మిగిలిన వివిధ కులాల వారు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఈనెల 18 నుండి 28 వరకు సద్వినియోగం చేసుకొని, కుల గణనలో అన్ని బీసీ కులాల వారు పార్టీలకతీ తంగా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. వెనుకబడిన కులాలను ఆర్థిక ,ఉద్యోగ, రాజకీయ,సామాజిక పరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అందరూ సహకరించాలని వారు కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఏ లతోపాటు 51 శాతం తో పీఆర్సీ ని తక్షణమే ప్రకటించాలి

### సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్





కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ గూగుల్ మీట్ వర్చువల్ సమావేశాన్ని ఆదివారం సాయంత్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని,వాటిని సత్వరమే చెల్లించాలని కోరారు. పెరిగే ధరల సూచీ కనుగుణంగానే ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి ఇస్తారని, కానీ జూలై 2023 నుంచి అమలు కావాల్సిన పిఆర్సి ఇంకా ప్రకటించకుండా ఆలస్యం చేస్తున్నందున ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల సూచిక కనుగుణంగా 51 శాతం ఫిట్మెంట్ తో తక్షణమే పిఆర్సి ప్రకటించి వీరికి ఆర్థిక సాంత్వన చేకూ ర్చాలని విన్నవించారు. సుమారు 30 సంవత్స రాలు ఉద్యోగ జీవితంలో విద్యార్థులకు సేవలందించి వారి బంగారు భవితకు బాటలు వేసిన ఉపాధ్యా యుల జీవితం పదవీ విరమణ తర్వాత పెన్షన్ లేని కారణంగా అగమ్య గోచరంగా మారుతుందని, తక్షణమే సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలకు అవకాశం లేనందున సమయానికి డబ్బు అందక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే నగదు రహిత వైద్య సేవలను కొనసాగించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమే కాబట్టి వారి సంక్షేమం చూసుకోవాల్సిన ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు . ఈ వర్చువల్ సమావేశంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి కోడం శ్రీనివాస్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, జిల్లా కౌన్సిలర్ ముదిగిరి సదయ్య,సీనియర్ నాయకులు బందెల రాజు , గనే యాదగిరి,ఉపాధ్యక్షు లు కొమ్ము రాజేందర్ , శ్రీనివాస్ చందర్ ,పొదిల రామారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నెల్లికుదురు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్(సూర్య) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని కాచికల్ గ్రామంలోగ్రామ పార్టీ అధ్యక్షులు సంకినేని కిరణ్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించి,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలోనే ప్రజలకుసరైన సమయంలో సంక్షేమ పథకాలు అందాయని,తెలంగాణప్రజల అభివృద్ధికి కెసిఆర్ ఎనలేని కృషి చేశారనికొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలనిశుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోనాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు.

# ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ చేస్తే కఠిన చర్యలు

### ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు




భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులు, వాగుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు ప్రత్యేక దాడులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇసుక తరలింపుకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు. ఇంటి నిర్మాణాలకు అనుమతి ఉంటేనే ఇసుకను తరలించాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసిన, నిల్వ చేసిన వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.

# తెలంగాణ జాతికి కేసీఆర్ ఒక హీరో







### ఉద్యమం కోసం నడుం బిగించిన

### నాడు మీడియా లేదు, మద్దతు లేదు

### ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు

### చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి పిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రానికి గొప్ప హీరో, ఒక గొప్ప నాయకుడు కే.సీ.ఆర్ అని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని మండల బి.ఆర్.ఎస్ కార్యాలయంలో కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచిందన్నారు. ఆయన ఒక గొప్ప రాజకీయ నాయకుడని కొనియాడారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి,పాలకుర్తి పార్టీ కార్యాలయం వద్దభారీ కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,కటారి పాపారావు,మహేందర్ నాయక్,దొంతమల్ల గణేష్, ఉపేందర్,నారాయణ, రాజ్ మహ్మద్,శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్న





పాలకుర్తి పిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈఓ మోహన్ బాబు మరియు తహసీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి ఆర్డీఓ బానోతు వెంకన్న పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకొని, అన్నింటిని పరిశీలించి, తగు సూచనలు సలహాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించారు. ఈ నెల 22 వరకు అన్ని పనులను పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగు నీరు, చలువ పందిళ్ళు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, ఆర్ ఐ రాకేష్ లతో పాటు ఆలయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం




**ఈ నెల 19న హెడ్ పోస్టాఫీసు సెంటర్ లో నిరసన**

**జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో**

**పాల్గొని జయప్రదం చేయాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఈ నెల 19న వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వరంగల్ లోని అన్ని కమ్యూనిస్టు పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 18,19 తేదీలలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీల పిలుపుమేరకు వరంగల్ జిల్లా కమ్యూనిస్టు,విప్లవ పార్టీల సమావేశం సోమవారం శివనగర్ సిపిఐ భవన్ లో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు కల్పించిదని విమర్శించారు.వ్యవసాయ ఉత్పత్తులను,భారత ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజా ద్రోహ విధానాలను మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిందని వారు ఆరోపించారు.దేశంలోని కోటీశ్వరుల పై, కార్పొరేట్ సంస్థలపై పన్ను పెంచాలని వారు డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 19వ తేదీన వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉదయం 11 గంటలకు జరిగే నిరసన కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల ఎం సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఎస్ యు సి ఐ( సి) నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**లింగమంతుల స్వామిని దర్శించుకున్న జనగామ**

**మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్**



పాలకుర్తి పిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం, వావిలాల గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరను యాదవులంతా కలిసి అంగరంగ వైభవంగా డప్పు చెప్పులతో, బోనాలతో, మహిళల నృత్యాలతో, అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, ఈ జాతరకు జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు, యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు చిలివేరి కృష్ణమూర్తి యాదవ్ , పాండు కృష్ణ యాదవ్,అఖిల భారత యాదవ సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు చిలువేరు వీరన్న యాదవ్, యూత్ అధ్యక్షుడు శీల లింగన్న, యాదవ్, గ్రామ పెద్ద గొల్ల సుడిద వీరన్న యాదవ్, చార గొల్ల శీల మల్లయ్య యాదవ్, పన్నబోయిన లింగయ్య యాదవ్, శీల సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# నడి కూడ లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు







**కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ**

**చేసిన మండల పార్టీ అధ్యక్షులు చందు**

నడి కూడ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: బి ఆర్ ఎస్ నడి కూడ మండల పార్టీ ఆధ్వర్యంలో నడి కూడ మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని నడి కూడ మండల కేంద్రంలో వృద్ధులకు గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమాలను ఉగ్రుగలిగించి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా పరిపాలన సాగించిన అభిమన్యుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాయమాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది తప్ప మళ్లీ సారు కేసీఆర్ ఏ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన ఆదర్శనీయం**

**తెలంగాణ ఉద్యమకారుడు మల్లేశం**

**ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**



నెల్లికుదురు ఫిబ్రవరి17 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనఆదర్శనీయమని తెలంగాణఉద్యమకారుడు వీరగాని మల్లేశం అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డితో కలసి వీరగాని మల్లేశంకేక్ కట్ చేసికెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంఏర్పాటు కు కారణమై 11 ఏళ్ల సుపరిపాలనను అందించి,ప్రతి ఒక్కరికిఅనేక సంక్షేమ పథకాలను చేరవేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గొప్ప మహనీయుడు కెసిఆర్ అని అన్నారు.రాష్ట్రంలో తిరిగిబారాస పాలన రావాలనిప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ బంగారు తెలంగాణాగ మార్చే కోరికనునెరవేర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి విన్నాకుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గొట్టుముక్కల ఆది రెడ్డి,పులి రామచంద్రు,సలుగు శ్రీనివాస్,కందగట్ల వెంకటేష్,రామ్మల్లు,వెంకటేష్,కుమార్ నాయక్,సుదగాని ఉపేందర్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# హసన్పర్తి లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



హసన్పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య).హాసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో సోమవారం డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్యమంత్రి కేసీఆర్(కల్వకుంట్ల చంద్రశేఖర్) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందస్తుగా కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తి మళ్ళీ కెసిఆర్ గారి సీఎం కావాలని, బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదల పక్షాన నిలవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని తెలియజేశారు. అదే విధంగా ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ప్రజల పక్షాన నిలుస్తూ అధికార పార్టీ నియంత్రణ పోకడను ప్రజలకు తెలియజేస్తూ నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వల్లాల యాదగిరి, బోడా యుగేందర్, గిన్నారపు రవీందర్, ఇమ్మడి రాజేందర్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, కేదాసి రాకేష్, పుల్ల నరేష్, గౌరీశెట్టి కృష్ణమూర్తి, వీసం కరుణాకర్ రెడ్డి, నిద్దులూరి కుమారస్వామి,గరిగే మురళి, పప్పుల కుమారస్వామి, మాటేటి కుమార్, పోతరాజు చిన్నస్వామి, పోతరాజు ప్రభాకర్, ఇమ్మడి ఎల్లస్వామి, గుండమీది విజయమోహన్ పాపిశెట్టి వినయ్, కనపర్తి రమేష్, ఆరెపల్లి శ్రావణ్, నల్ల కిరణ్, వేల్పుల తిరుపతి, వేల్పుల సాయికుమార్ యాదవ్, శీలం అనిల్, పెద్దమ్మ సుమంత్, దాసరి నాగేష్, ఆకులప్రభాకర్, తోట చిన్న సారంగం, తోట కృష్ణమూర్తి, నిశాంత్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లపల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఎన్నిక



నడి కూడ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కొరకు గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో విగ్రహ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. విగ్రహ కమిటీ అధ్యక్షుడిగా శనిగరం వెంకటేష్, ఉపాధ్యక్షులుగా గంగారం శంకర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లారం నాగరాజ్, కోశాధికారిగా శనిగరం జోసఫ్ ను కార్యవర్గ సభ్యులుగా శనిగరం శ్రీనివాస్,బొల్లారం అనిల్, నందిపాటి రవి,గంగారం అనిల్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం



హసన్పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పలి వేల్పుల రోడ్డులోని లార్డ్స్ వృద్ధ ఆశ్రమంలో సోమవారం తెలంగాణ జాతి పిత రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ తెచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో.. అనే నినాదం తొ ప్రజలను చైతన్య వంతులను చేసి ఉద్యమానికి ఉపిరి పోసి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ గారిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చిర్ర రాజేష్, చిర్ర సుమన్, శ్రవణ్, కుమార్ రెడ్డి, నిర్వాహకులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గోగుల జయశ్రీ అంతిమయాత్ర లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):బి జె పి నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు రాణి రుద్రమ రెడ్డి తల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాయిడి రవీందర్ రెడ్డి సోదరి గోగుల జయశ్రీ అంతిమ యాత్ర లో పాల్గొని అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు,పట్టణ పార్టీ కార్యదర్శి,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు ,పార్టీ నాయకులు,యూత్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి లో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



హసన్పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండల కేంద్రంలోని హైస్కూల్లో సోమవారం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి తరపున బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్, మాజీ శాసనసభ్యులు మారుతినేని ధర్మారావు మాట్లాడుతూ.. వరంగల్ -నల్గొండ -ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని మిగతా పాఠశాలలో కూడా బిజెపి నాయకులు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు భారతీయ జనతా పార్టీ నాయకులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి వేయవలసిందిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమార్ స్వామి, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, వేల్పుల మహేందర్, ఉప్పుల సురేందర్, పెద్దమ్మ కుమారస్వామి, పెద్దమ్మ ప్రణవ్,నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం ఏర్పాటు చేయండి

### ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్

నర్సంపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నిర్మాణ పనులు చేపట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద (ఐఏఎస్),మరియు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ (ఐఏఎస్) లకు వినతిపత్రం అందజేశారు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరం క్రితం ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలతో బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించకగా నిర్ణీత సమయంలో సాంఘిక సంక్షేమ అధికారులు స్పందించకపోవడంతో బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టలేదని విద్యార్థి నాయకులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నర్సంపేట బాలికల వసతిగృహ నిర్మాణ పనులు ప్రారంభించి వచ్చే విద్యా సంవత్సరం నికి శాశ్వత భవనం అందించే విధంగా చూడాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రసాద్ వినయ్ రఘు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.లిపించాలని ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని మిగతా పాఠశాలలో కూడా బిజెపి నాయకులు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు భారతీయ జనతా పార్టీ



నాయకులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి వేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమార్ స్వామి, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, వేల్పుల మహేందర్, ఉప్పుల సురేందర్, పెద్దమ్మ కుమారస్వామి, పెద్దమ్మ ప్రణవ్,నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు చాన్స్ ఇవ్వొద్దు






**- సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**

**- బాధితులకు న్యాయం చేకూర్చేలా చూడాలి**

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**

**- పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ**

మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య): ఇసుక అక్రమ రవాణాకు చాన్స్ ఇవ్వద్దని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తంగా చూస్తూ ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అన్నారు.సోమవారం మరిపెడ సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లో 5ఎస్ విధానాన్ని పరిశీలించి అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృత సాయి లో ప్రచారం చేయాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎస్ హెచ్ ఓ సతీష్ మరియు ఎస్సై సంతోష్ సిబ్బందులు పాల్గొన్నారు

## " కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు."



చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురిజాల గ్రామంలో మొక్కలు నాటి కె సి ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి సాధించిన ప్రత్యేక రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా ,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామి గా నిలిపిన నాయకుడు కేసీఆర్ అనీ కొనియాడారు.కేసీఆర్ ఇంకా పది కాలాల పాటు ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి లు,మాజి సర్పంచ్ లు ,మాజీ ఎంపిటిసిలు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కె చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి రోగులకు గర్భిణీలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు అజ్మీర రెడ్డి, గంధసిరి కృష్ణ, బోడా భాస్కర్,రమేష్,మంగీలాల్, తదితరులు ఉన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్**

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేత**



మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ నియోజకవర్గంలో విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతూ ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రాన్ని కిసాన్ పరివార్ సీఈఓడాక్టర్ వివేక్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. మొదటిసారిగా క్యాంప్ కార్యాలయానికి వచ్చిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ను శాలువాతో సత్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నానని ఇప్పటికే ఆ దిశగా అధికారులతో మాట్లాడడంతోపాటు తను స్వయంగా క్షేత్ర పర్యటన చేసి సమస్యలు తెలుసుకుంటున్నానని వారు తెలిపారు.ఈ ప్రత్యేక భేటీలో అనేక సమస్యలపై చర్చించామని కిసాన్ పరివార్ సీఈఓ డా.వివేక్ అన్నారు

# కేఎంసీ ఏడి కి వినతి పత్రం అందజేసిన మెస్ కార్మికులు





**- ఆదివారం వరకు వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి ధర్నా చేస్తాం**

**- వేతనాలు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కార్మికులు**

హనుమకొండ, ఫిబ్రవరి 17 ,కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న 86 మంది హాస్టల్ వర్కర్స్ కు 7 నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకతీయ వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందిస్తూ ఆదివారం వరకు వేతనాలు చెల్లించనీ పక్షంలో విధులు బహిష్కరించి ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ , బిట్ల రాము , జూపాక ప్రకాష్ , డి.రాణి, పల్లె రాజకుమారి , మానుపటి కవిత బరుపటి యాకయ్య ,మంద కవిత,హన్మకొండ బాబు , సిలువేరు సుమంత ,మేకల శైలజ పి.కోమల , సుజాత ,రషీదా అరిఫ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**మొక్కను నాటిన జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ప్రవీణ్ కొట్టే**

ధర్మసాగర్ ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపుమేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మండల కోఆర్డినేటర్, కర్ర సోమిరెడ్డి, లాల్ మొహమ్మద్ ల నేతృతంలో కేక్ కట్ చేసి పండ్లలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి గ్రీన్ ఛాలెంజ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మరో మారు ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో నిరుపేదలు, రైతులు, యువతి, యువకులు, ఉద్యోగస్తులు అన్ని వర్గాల ప్రజలు బాధలు అనుభవిస్తున్నారని ఈ బాధలు పోవాలంటే ప్రభుత్వ మారాల్సిందేనని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కొట్టే ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు నీళ్లు, నియామకాలు ,నిధులు అందడం లేదన్న ఉద్దేశంతో చావు నోట్లో తలపెట్టి కెసిఆర్ తెలంగాణ సాధించుకున్నాడని అన్నారు. చంద్రశేఖర రావు పుణ్యమా అని ఎగువ ప్రాంతాలకు ఎక్కడ చూసినా నేడు సాగునీరు త్రాగునీరు కనబడుతుందని అన్నారు. కెసిఆర్ లేకుంటే మరో మారు తెలంగాణ ప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, మాజీ ఎంపీటీసీలు విజయ్ బొడ్డు శోభ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ తోకల లక్ష్మి, జుబేదాల్ లాల్ మొహమ్మద్, పార్టీ నాయకులు మెరుగు రాజిరెడ్డి, బాలరాజు , బొక్క దయాకర్ ,మాచర్ల సుదర్శన్ , బొడ్డు రమణాకర్ విప్లవ ,రషీద్, సాధిక్ పాషా వెంగల నరసయ్య యాదగిరి ,చాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు పంపు సర్కిల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు





**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నాయుడు పంపు సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మళ్ళీ ముఖ్యమంత్రి గా కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు ఖిల్లా వరంగల్ సినియర్ నాయకులు తో వర్ధన్నపేట నియోజకవర్గం పై భవిష్యత్ కార్యచరణ గురించి చర్చించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్, పోషల సదానందం,సీనియర్ ఉద్యమకారులు రాంబాబు,మేకల సూరన్న, 43వ డివిజన్ ప్రెసిడెంట్ ఎండి యాకూబ్ ఖాన్, మైదాం బాబు, శ్రీధర్, మహిళా అధ్యక్షులు మేకల రాణి,మాజీ ఉప అధ్యక్షులు హనుమాన్ రెడ్డి,షకీల్, గణిపాక సుమన్, మైదం శేఖర్,ఏలియా,డీలర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## రాక్ వెల్ షోరూం ప్రారంభించిన రాజనాల శ్రీహరి





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ శివనగర్ లో సద్గురు గ్రీన్ డస్ట్ అధినేత వి వేణు దత్తు అధ్వర్యంలో న్యూ మెగా రాక్ వేల్ షోరూం ప్రారంభ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ రాక వెల్ షోరూం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాక వెల్ ఎండి నర్సింగమూర్తి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాక వెల్ కంపెని నుండి నాణ్యత తో కూడిన వస్తువులను అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయ రామచందర్, నందిని,వంశీ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయి.

### బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్



నర్సింహులపేట,ఫిబ్రవరి17 సూర్య మేజర్ న్యూస్. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు చేరస్థాయిలో నిలుస్తాయి. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు.భారాసా అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నర్సింహులపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో యుపిపిఎస్ నర్సింహులపేట పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు,నోట్ బుక్కులు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు.తెలంగాణ మార్గదర్శి,జాతిపిత కేసీఆర్ అని అభివర్ణించారు.తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు.సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వం హాయంలోనే లబ్ధి పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుగులోతు రవి,మాజీ ఎంపీటీసీ పాతూరు మధు రెడ్డి,పడమటిగూడెం మాజీ సర్పంచ్ మేకల వెంకన్న,మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం,పాతూరి వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు జొన్నగడ్డ వెంకన్న,చిదిమిల్ల యుగంధర్,జాటోత్ శ్రీనివాస్,వడ్డేపల్లి మల్లికార్జున్,జాటోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కొలిపాక వెంకటస్వామిని గెలిపించండి



మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య,తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ కేంద్రం లో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అ ధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులగా బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం (ఎమ్మెల్సీగా) బరిలో ఉన్న (టీ ఎస్ సి పి ఎస్ ఇ యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వతంత్ర%శ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోధిస్తున్నారని పేర్కొన్నారు. అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తి తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవ చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారని తెలిపారు. బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అన్ని వర్గాల వారిని కోరారు. సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు ఎదులాపురం బ్రాహ్మచారి, రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి గోపాల్ రజక, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ రజక,ఉపాధ్యక్షులు బొమ్మకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హైందవ ధర్మానికి సంస్కృతికి ఆలయాలు నిదర్శనం.

### కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ సురేష్.



నర్సింహులపేట,ఫిబ్రవరి17 సూర్య మేజర్ న్యూస్.సనాతన హైందవ ధర్మానికి,సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని తహశీల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ప్రధాన అర్చకులు శ్రీ దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలయాలను సంరక్షించుకోవాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ,బొల్లం రమేష్ బాబు,కొండబత్తిని జగదీశ్వర్,బత్తుల రమేష్,కొండబత్తిని రమేష్,అలువాల నవీన్,వేముల నరసింహా రెడ్డి,బోల్లోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించాలి

### -కిసాన్ పరివార్ సి ఈ ఓ డా.వివేక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించాలని కిసాన్ పరివార్ సిఈఓ డా. వివేక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల కొరుకు జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మాచారి కి కిసాన్ పరివార్ సి ఈ ఓ డా.వివేక్ సోమవారం వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చాలా పాఠశాలల్లో మౌలిక వసతుల దుస్థితిని మీ దృష్టికి తీసుకొని వచ్చాము. విద్యార్థులు మరియు అధ్యాపకుల సంక్షేమానికి అంకితమైన ట్రస్ట్‌గా, మేము వ్యక్తిగతంగా అనేక పాఠశాలలను సందర్శించమన్నారు.వాటిలో సరైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, విద్యుత్ మరియు ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు.ఈ సౌకర్యాల కారణంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇద్దరూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.ఇవి విద్య నాణ్యత మరియు పిల్లల మొత్తం శ్రేయస్సుపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని పరిస్థితి యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకుని, మా ట్రస్ట్ మా సామర్థ్యంలో సాధ్యమైన అన్ని సహాయాన్ని అందించింది. అయినప్పటికీ, దీర్ఘకాలిక మరియు స్థిరమైన మెరుగుదలలను నిర్ధారించడానికి ప్రభుత్వ చొరవ చూపాలని కోరారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి – తరగతి గదుల నిర్మాణం మరియు నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు మరియు సురక్షితమైన తాగునీటి సదుపాయం,విద్యుత్ మరియు డిజిటల్ సౌకర్యాలు – నిరంతర విద్యుత్ సరఫరా మరియు ప్రాథమిక డిజిటల్ అభ్యాస సాధనాల ఏర్పాటు,ఫర్నిచర్ %�డ% లెర్నింగ్ మెటీరియల్స్ – డెస్కులు, బెంచీలు, బ్లాక్‌బోర్డ్లు మరియు ఇతర అవసరమైన సామాగ్రి,పారిశుధ్యం %�డ% పరిశుభ్రత %–% సరైన టాయిలెట్ సౌకర్యాలు మరియు పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా బాలికలకు.ఈ విషయంలో మీ జోక్యం విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో మరియు మహబూబాబాద్ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడంలో గణనీయమైన మార్పును కలిగిస్తుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో ఏల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్, కిసాన్ పరివార్ సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, డోర్నకల్ మండల కోఆర్డినేటర్ రామ్మూర్తి నాయక్, రవి నాయక్, మంగిలల్,మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 25వ వివాహ వార్శికోత్సవ వేడుకలు

నెల్లికుదురు ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందినసలుగు రంగయ్యసావిత్రమ్మ దంపతుల కుమారుడుసలుగు శ్రీనివాస్ రమాదేవి దంపతుల25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవంవేడుకలు సోమవారంమండల కేంద్రంలోని వారి నివాసం వద్దఘనంగా నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులు కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసికేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

## కలెక్టరేట్లో మహిళల ఫిర్యాదు

### మీ డబ్బులు మీకు ఇప్పిస్తా

### కలెక్టర్ హామీతో వెనుతిరిగిన మహిళా సంఘాల నాయకులు



ధర్మసాగర్ ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్) స్వర్ణ జ్యోతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు వివోల్లో జరిగిన అవినీతిపై సోమవారం ధర్మసాగర్ మండల మహిళలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ లో వారిచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందిస్తూ మహిళలు పొదుపు చేసుకున్న డబ్బులు ఎవరు సొంతానికి వాడుకోవడానికి లేదని మీ డబ్బులు మీకు తిరిగి ఇప్పించే బాధ్యత తీసుకుంటానని మహిళలకు కలెక్టర్ హామీ ఇవ్వడంతో మహిళలు సంతృప్తి పొందారు. ఈ విషయంలో గతంలోని సూర్య దినపత్రికలో ప్రచురించిన వార్త ఆధారంగా చేసుకొని మహిళలు గ్రీవెన్స్ ఫిర్యాదు చేసినట్లుగా చెబుతున్నారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘాలకు చెందిన నాయకులందరూ కలసి చేసిన ఫిర్యాదుతో కలెక్టర్ ప్రావీణ్యం స్పందించి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఆదేశించినట్లుగా సంఘాల నాయకులు చెప్తున్నారు. మొత్తం 25 సంఘాల్లో 250 మంది సభ్యుల నోళ్లు కొట్టి లక్షలాది రూపాయలు కొల్లగొట్టిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి. సర్ఫ్ నియమ నిబంధనల ప్రకారం అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని సంబంధిత జిల్లా ఉన్నతాధికారి మేన శ్రీను వివరిస్తుండగా మాకు మా డబ్బులు వస్తే చాలని సంఘాల చెందిన సభ్యులు అంటున్నారు.

## వృద్ధుడి భూమిని కాజేసిన మాజీ సర్పంచ్..!

### అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వైనం

### ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ పండుటాకు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య):తన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని గట్లనర్సింగాపూర్ లో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల బక్కయ్య (85) తనకున్న ఎకరం 6 గుంటల భూమిని పట్టా చేయాలని మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్యకు కాగితాలు అప్పగించాడు. కానీ సారయ్య ఆ భూమిని తన పేరా అక్రమంగా పట్టా చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు నెలలుగా భూమి పంచాయతీ నడుస్తున్న తనకు న్యాయం జరగలేదని వాపోయాడు. భూమి పట్టా చేపిస్తానని చెప్పి, భూమిని కాజేసాడని ఆరోపించాడు. తన భూమి తనకు పట్టా చేయాలని వేడుకున్న దాటవేస్తూ వస్తున్నాడు. గత్యంతరం లేక ఆ పండుటాకు, మాజీ సర్పంచ్ ఇంటి వద్ద సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108 సాయంతో ముల్కనూర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. జరిగిన ఘటనపై ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వృద్ధుడి పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్









-సంగెం మండల కేంద్రంలో ఘనంగా సంత్ సేవాలాల్ 286 జయంతి వేడుకలు.

-సాంప్రదాయ నృత్యాలతో....అలరించిన గిరిజన మహిళలు... స్టెప్పులేసిన ఎమ్మెల్యే రేవూరి

-మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ ఆలయానికి భూమిని కేటాయిస్తాం

-అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం.

గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారు సేవాలాల్ మహారాజ్.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం,ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజు సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు.అంతకుముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 286 జయంతి శుభాకాంక్షలు తెలిపారు.బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు.జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు.సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని,ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30వేల నిధులు వెచ్చించినదని, బంజారా సోదరులు వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు అని అన్నారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిది అన్నారు.గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సేవలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రమేష్ నాయక్ గుగులోతు,సేవలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ గుగు లోతు వీరమ్మ గోపిసింగ్,మార్కెట్ డైరెక్టర్ బదవత్ నరసింహ నాయక్, ఎస్టి సెల్ డైరెక్టర్ గుగులోతు లక్ష్మణ్ నాయక్,అవినాష్ నాయక్, మోహన్ నాయక్, రాందన్ నాయక్, కోటి నాయక్, పూజారి రాంచంద్రు నాయక్, బొంద్య నాయక్, హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవం గా రామాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

### హాజరైన ఎంపి బలరాం నాయక్ , ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.

కురవి పిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య )మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగిలిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమం లో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, మాజీయంపి ఆర్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యులు నెహ్రూనాయక్, లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,టిపిసిసి కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్,మండల కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాన్ని అడ్డుకున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ

ధర్మసాగర్ ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్)ధర్మసాగర్ మండలం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు సోమవారం అడ్డుకున్నారు. ఉనికి చర్ల గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని వంగాలపల్లి గ్రామానికి చెందిన అబ్బాయితో బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారంఅందుకున్న సిడబ్ల్యుసి కమిటి వారు వధూవరులను వారి తల్లిదండ్రులను సంబంధిత కార్యాలయం తీసుకుపోయి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిసింది.

## స్కూల్ విద్యార్థులకు నేత్ర వైద్యులతో కంటి పరీక్షలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు

### కంటి పరీక్షలను వచ్చే నెల మూడవ తారీఖు వరకు

### పూర్తి చేయాలి



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలను సంబంధించిన కంటి వైద్యుల పర్యవేక్షణలో కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.సోమవారం స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించడం జరిగిందని తెలిపారు.అందులో 1074 మంది కంటి దృష్టి లోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి సోమవారం నుండి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట,జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యుల తో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించడం జరుగుతున్నదని తెలిపారు.సోవారం 43 మందికి రీజనల్ హాస్పిటల్ వరంగల్,32 మంది జనరల్ హాస్పిటల్ నర్సంపేట,20 మందికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లో పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమము ఈ నెల 17 నుండి మార్చ్ 3వ తారీకు వరకు పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు,సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు పైన పేర్కొన్న సెంటర్ల లో కార్యక్రమము నిర్వహిస్తున్నారని తెలిపినారు.

## ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



కురవి పిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య ):బి ఆర్ ఎస్ అధినేత మాజీ సి ఎం కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలను సోమవారం మోదుగులగూడెం గ్రామం లో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు అయిలి వీరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడిపల్లి రాములు,సీనియర్ నాయకులు మండల కార్యదర్శి గండి వెంకటమల్లు బొంపెల్లి ఉప్పలయ్య బొంపల్లి వీరన్న కొత్త వీరన్న కందిపాటి వెంకన్న అనుబత్తుల నాగన్న రాసాల రమేష్ ,అక్కినపల్లి మల్లయ్య,ఎల్ది అర్జున్,యూత్ నాయకులుఅయిలి అశోక్, తీగుళ్ల రఫీవిజయ్, ఎల్ది విజయ్ దుబాకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు






### పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన మండల నాయకులు

### మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో.ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు.

సంగెం, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్ సూర్య )మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కేసీఆర్ కు సంగెం మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు అనంతరం ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు.గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ,మండల ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య,జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గానికి 6 చెక్ డ్యాములు మంజూరు



పాలకుర్తి పిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ రైతులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతికి స్పందించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలకుర్తి మండలంలో 3 గ్రామాలు, కొడకండ్ల మండలంలో 2 గ్రామాలు, తొర్రురు మండలంలో 1 గ్రామలకు మొత్తం 6 చెక్ డ్యాములు మంజూరు చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు ₹31 కోట్ల వ్యయంతో ఆరు చెక్‌డ్యామ్‌ల మంజూరు, స్థానిక రైతులకు మరియు పల్లెప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ముందడుగని,ఈ ప్రాజెక్టల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతుంది, మరియు వ్యవసాయ కార్యకలాపాలకు నిరంతర నీటి సరఫరా అందుబాటులో ఉంటుంది.ఈ సందర్భంగా, పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝూన్సీ రెడ్డి లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టల మంజూరులో వారి సహకారం, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.అదనంగా, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ చెక్‌డ్యామ్‌లు పూర్తయిన తర్వాత, పంటల దిగుబడి పెరుగుదల, రైతుల ఆర్థిక స్థితి మెరుగుదల, మరియు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ రైతులపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నని యశస్విని రెడ్డి తెలిపారు.

## ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ దంపతులకు

### స్వాగతం పలికిన రాష్ట్ర పీసీసీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్

### మేకల వీరన్న యాదవ్



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న బీసీ కుల గణన సందర్భంగా జరుగుతున్న సర్వేను సమీక్ష చేయడానికి సోమవారం రాష్ట్రానికి విచ్చేసిన ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ దంపతులను రాష్ట్ర పీసీసీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం

### రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన పులి సరోత్తమ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహా రెడ్డి, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మండల కన్వీనర్ గాంతి వెంకటరెడ్డి,విశ్రాంత ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పొదిల వెంకటరెడ్డి,బోనగిరి ఉపేందర్, కంచు సురేందర్ తదితరులు ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థించారు.